# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

గురువారం 19 మార్చి 2026


## ఉగాది వేడుకలకు రావాలని...మంత్రికి ఆహ్వానం.

.....ఈనెల 20న రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద రాతి దూలం లాగుడు పోటీలు

..... మంత్రిని ఆహ్వానించిన....టిడిపి సీనియర్ నేత నిమ్మల శ్రీధర్ పిలుపు.



గోరంట్ల మార్చి 16 సీమ వార్త.

ఉగాది పురస్కరించుకొని ఈనెల 202 శుక్రవారం పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవసనం ఆవరణలో భారీ ఎత్తున రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించాలని మంత్రి సవితమ్మ ను నిర్వాహకులు టిడిపి మండల సీనియర్ నాయకులు, నిత్యశ్రీ గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్, ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీధర్ మాట్లాడుతూ ఉగాది పండుగ అంటేనే ఒక హిందూ సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమని నూతన సంవత్సరానికి నాంది అని అలాంటినేపథ్యంలో ఈ ఎద్దుల పోటీల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా 30వేలు, రెండవ బహుమతిగా 20వేలు, మూడవ బహుమతిగా 10వేలు చొప్పున విజేతలకు అందజేయులను తెలిపారు.

# రైతన్న మీ కోసం వచ్చా అంటూ...
# ఇంటింటికి సబితా!



.....రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం


....రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం -- మంత్రి సవిత.

రాష్ట్రాన్ని....వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమల కేంద్రం గా మార్చడమే కోటను ప్రభుత్వ లక్ష్యం.

కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా... మడకశిర కుప్పం కు నీళ్లు ఇచ్చిన ఘనత కూటమిదే.

గోరంట్ల మండలం లోని సాములపల్లి రైతన్న మీకోసం ప్రోగ్రాంలో... మంత్రి సవిత.





గోరంట్ల, మార్చి 18 సీమ వార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత తెలిపారు. సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ స్వాములపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సవిత రైతుల వద్దకే స్వయంగా వెళ్లి, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి, పంటల స్థితిగతులు, సాగు సమస్యలు, నీటి సదుపాయాలు, ఎరువుల లభ్యత, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ, "అన్నదాత సుఖీభవ" సహా వివిధ సబ్సిడీలు, ఆర్థిక సహాయాల గురించి వివరించారు. రైతు కుటుంబాలకు సంబంధిత కరపత్రాలను అందజేసి, ప్రభుత్వ హామీలను సకాలంలో అమలు చేయడంలో కట్టుబడి ఉన్నామని తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. "రైతన్న మీకోసం" వంటి కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలను గుర్తించి, వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. కృష్ణా జలాలను హంద్రీనీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం, మడకశిర ప్రాంతాలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, సింగిల్ బిండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, నాగే నాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, నారా లోకేష్ యువగళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, సర్పంచ్ నరసింహమూర్తి, సుబ్బారెడ్డి, బాలు, నిదిమామిడప్ప,గిరిధర్ గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, చింతా రామచంద్ర రెడ్డి, మేకల జయరాం, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, చింతా భాస్కర్ రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, బిజెపి హరినాథ్ రెడ్డి, మనోహర్, మూర్తి, కట్టుబడి అంజి, మల్లాపల్లి మహమ్మద్, వెంకటరెడ్డి,కావేరి, పవిత్ర లతో పాటు ఎంపీడీవో కమల భాయ్, ఇరిగేషన్ డిఇ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ధ్వారా సాగునీరు..!!

....రైతన్న మీకోసం కార్యక్రమంలో ...ఎమెల్యే కందికుంట వెంకటప్రసాద్

......యేడాదికి రూ.20, వేలు రైతులకు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.

......సబ్సిడీతో రైతులకు తుంపర పరికరాలు.

.....లో వోల్టేజ్ ని అధికమించేందుకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా.

......వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం



## ట్యాంకుబండ్ ను తలపించే విధంగా...
## చెరువు కట్ట సుందరకరణ.

.... పాలసముద్రం చెరువు కట్ట సుందరి కర్ణకు 50 లక్షలు ఖర్చు.

.... పనులు ప్రారంభించిన... మంత్రి సవిత, కలెక్టర్ శ్యాం ప్రసాద్.

... గజమాలతో మంత్రికి ఘణ సత్కారం.



గోరంట్ల మార్చి 18 సీమ వార్త.

మండలంలోని జాతీయ రహదారి 44 పాలసముద్రం క్రాస్ వద్ద గల చెరువు కట్ట 50 లక్షల ఖర్చుతో సుందరీ కరణ కార్యక్రమాల భాగంగా మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ పాలసముద్రం క్రాస్ చేరుకోగానే స్థానిక నాయకులు - మిగతా3లో



సీమ వార్త తెలుగు దినపత్రిక

# శ్రీ అక్కమ్మ దేవతల జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి.

-- వేసవి తీవ్రతను తగ్గించేందుకు ఆలయం గర్భగుడిలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచన.

-- తాగునీటి కోసం ఇబ్బందులు ఉండకూడదు

-- శ్రీ అక్కమ్మ దేవతల దర్శనానికి, పానకాలు మొక్కుబడులు చెల్లించే భక్తులకు వేరువేరుగా బ్యాడ్ కేడింగ్

-- విద్యుత్ సమస్యలు తలెత్తిన ఆటంకం లేని కరెంటు కోసం జనరేటర్లు ఏర్పాటు






కళ్యాణదుర్గం మార్చి 18 సీమవార్త

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ మరుసటి రోజు కళ్యాణదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ అక్కమ్మ దేవతల జాతర భక్తజన సందోహంతో వైభవంగా జరుగుతుంటుంది. జాతరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని గ్రామీణ ప్రజలే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా భక్తులు విశేషంగా హాజరవుతుంటారు. జాతరను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన అందుబాటులో లేకపోయినప్పటికీ మేనల్లుడు తెలుగుదేశం పార్టీ కీలక యువనేత ధర్మ తేజ బాధ్యత తీసుకొని శ్రీ అక్కమ్మ దేవతల జాతరలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాట్లను చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతో విశేషంగా కృషి చేస్తున్నారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులు శ్రీ అక్కమ్మ దేవతల దర్శనానికి ప్రత్యేక బార్కేడింగ్, అలాగే ఉపవాస వ్రతంతో పానకాలు తీసుకువచ్చే భక్తులకు ప్రత్యేకంగా బార్కేడింగ్ ఏర్పాటు చేయడం వల్ల అమ్మవారి దర్శనానికి పానకాలు సమర్పించేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయం గర్భగుడిలో వేసవి కారణంగా ఉక్కపోతకు గురికాకుండా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ధర్మతేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మహిళా చైర్మన్ పద్మావతి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, సునీల్ కుమార్ తదితరులతో కలసి బుధవారం జాతర ఏర్పాట్లను పరిశీలించడంతోపాటు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.

# వడగండ్ల వానతో బొప్పాయి, దానిమ్మ, రాగి, వక్కపంటల అపార నష్టం







- ఆవేదనలో రైతులు

అమరాపురం మార్చి 18 సీమవార్త

మండల పరిధిలో హేమావతి, కొర్రేవు, తదితర గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వడగండ్ల వాన ద్వారా రైతుల పంటల అపార నష్టానికి దరి తీసింది. ముఖ్యంగా భారీ స్థాయిలో ఈదురు గాలులు, వడగండ్లు పడడం ద్వారా బొప్పాయి, రాగి, దానిమ్మ, ఒక్క చెట్ల ఆస్తినష్టం జరిగింది. హేమావతి గ్రామంలోపరమేశ్వర, మంజునాథ్, కోరేవు గ్రామానికి చెందిన గోపి అనే రైతుల బొప్పాయి పంట పొడగండ్లతో పూర్తిగా నేలకొరిగి అపార ఆస్తి నష్టం జరిగినట్లు రైతులు పేర్కొన్నారు. మంజునాథ్, అశ్వత్థప్ప అని రైతుల రాగి పంటతో పాటు వక్క చెట్లు నేల కూలినట్లు వాపోయారు. అదేవిధంగా నరసింహారాజు, రత్నమ్మ రామాంజప్ప, రామన్న రవికుమార్ అనే రైతుల దానిమ్మ పంట పూర్తిగా నష్టపోయి తీర ఇబ్బందులు పాలైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మంజునాథ్ దృష్టికి స్థానిక టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి మరియు రైతులు తీసుకెళ్లడంతో వ్యవసాయాధికారి మంజునాథ్, స్థానిక గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ విద్య రైతుల పొలాలను సందర్శించి ఆస్తి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వడగండ్ల వానతో వాస్తు నష్టం చోటు చేసుకున్న రైతులను ఆదుకోవాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవం విజయ వంతం చేయండి..

- చోళ సముద్రం, కోడిపల్లె ప్రజల సహకారంతో అమ్మవారి రథోత్సవం ఘనంగా నిర్వహిస్తాం

- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వెల్లడి

**లేపాక్షి సీమ వార్త :** శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి భక్తుల కొంగు బంగారంగా నిత్యం పూజలు అందుకుంటూ రెండు పంచాయతీల ఆడబిడ్డగా గ్రామ దేవ తగా నిత్యం ప్రజల సుఖ సంతోషాలను ప్రసాదించే చోల సముద్రం చౌడేశ్వరి దేవి బ్రహ్మరథోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలనీ లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్, చోళ సముద్రం చౌడేశ్వరి దేవి ఆలయం సహాయక కర్త కరణం రమానందన్ పేర్కొన్నారు. బుధ వారం మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని విజయనగర రాజుల కాలం నుండి అమ్మ వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించి మహా మంగళారతి హోమా లు పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఏడాది ఈ కూడా చోళ సముద్రం, కోడిపల్లె రెండు గ్రామా ల ప్రజలు, ప్రజాప్ర తినిధులు, నాయ కులు, అధికారులు గ్రామ ప్రజలు అందరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉగాది పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమ్మ వారి బ్రహ్మరథోత్సవం నిర్వహించడం జరు గుతుందని శుక్రవారం రాత్రి అమ్మవారికి పూలపల్లికి సేవ నిర్వహిస్తామన్నారు. మండల ప్రజలు అన్ని పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పూజల్లో పాల్గొని ఆయన కోరారు. శ్రీ చౌడేశ్వరి దేవి అను గ్రహంతో అందరూ సుఖ సంతోషాలతో పచ్చని పాడి పంటల తో ఈ ఏడాది సంతో షాలుగా గడపాలని అమ్మవారిని అందరూ కలిసి ప్రార్థిద్దామని కోరారు...



# జాయింట్ ఎల్.పి.ఎం.ఎస్ పై గ్రామ సభ నిర్వహించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ధర్మవరం రూరల్ మార్చి 18 (సీమవార్త):** మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో రైతుల యొక్క జాయింట్ ఎల్ పి ఎం ఎస్ పైన గ్రామ సభను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతుల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ఏప్రిల్ నాలుగవ తేదీన 1958 మందికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, దీని ద్వారా రైతులకు ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు. తదుపరి లబ్ధిదారులతో చర్చలు కూడా నిర్వహించి, వారి సమస్యలను విని, పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి పట్టణంలోని నిత్యావసర వస్తువుల గోడౌన్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పలు రికార్డులను వారు పరిశీలిస్తూ, చౌక ధాన్యపు డీలర్లకు కొలత సక్రమంగా ఉండే విధంగా పంపిణీ చేయాలని వారు సూచించారు. ఎక్కడ అవకతవకలకు తావు ఇవ్వరాదని తెలిపారు. తదుపరి పట్టణంలోని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ గ్యాస్ గోడౌన్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి రికార్డులను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు రికార్డులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. తదుపరి వారి నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్యాస్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సకాలంలో సిలిండర్లను పంపిణీ చేయాలని సూచించారు. తదుపరి రేగాటిపల్లి హైవే రోడ్లో 2024లో పెట్రోల్ బంక్ అనుమతి కొరకు పెట్టుకున్న స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ సుబ్బయ్య, తాసిల్దార్ సురేష్ బాబు, జీఎస్టి రమణబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరి జనానికి ఉమర్ ఇఫ్తార్ సరుకులు.

.... సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా 500 మంది పేదలకు పంపిణీ.



**గోరంట్ల మార్చి 18 సిమ వార్త :** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ లీడర్ ఉమర్ ఖాన్ తన వంతు బాధ్యతగా 500 మంది పేద ప్రజలకు ఇఫ్తార్ సరుకులు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం స్థానిక సీఐ బోయ శేఖర్ చేతుల మీదుగా ఉమర్ ఖాన్ ఇంటి వద్ద పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిక్రియా ఖాన్, ఫయాజ్,ఫిరోజ్, జావిద్, షఫీ,తాయూబ్,తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఏడు మందికి... రూ, 4 లక్షల 50 వేలు సీఎం రిలీఫ్ ఫండ్.

... మంత్రి సవితమ్మ చేతుల మీదుగా గోరంట్ల మండల వాసులకు చెక్కులు పంపిణీ.

గోరంట్ల మార్చి 18 సీమ వార్త



గోరంట్ల మండలం లోని ఏడు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాకులకు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా రూ, 4. 49 లక్షల విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి సమక్షంలో బుధవారం గోరంట్లకి చెందిన నాగేంద్ర కు రూ, 55,250, ఆదిలక్ష్మి మ్మ రూ, 25,341, ఈశ్వరమ్మ రూ, 57,200, పెరుమాళ్ళ పల్లికి చెందిన షమీవుల రూ, 35,786, మల్లాపల్లి గ్రామానికి చెందిన కిష్టప్పకు రూ, 42,614, రాగి మేకలపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థ కు రూ, 1.63 లక్షలు, మల్లాపల్లి గ్రామానికి చెందిన సతీష్ కు రూ, 69 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం

-- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-- టిడిపి నాయకులు




**లేపాక్షి సీమ వార్త :** హిందూపురం శాసన సభ్యులు, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గురువారం లేపాక్షి మండల పరిధి లోని కోడిపల్లిలో వ్యవసాయ శాఖ, కూటమి నాయకుల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్ హాజర య్యారు. మండల అధ్యక్షుడు అభిలాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు అనుగుణంగా పరికారాలు, రైతుల కోసం డ్రిప్ పరికరాలు పంట సాగుకోసం రాయితీ లలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంపిణీ చేస్తోందని, ఈనెల 13వ తేదీన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వాల ద్వారా రైతు ఖాతాలలోకి నగదు కూడా జమ చేశారని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. తరువాత ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం కేంద్రం సిబ్బంది, కోడిపల్లి టిడిపి నాయకులు

## భారీ గాలివానకు విద్యుత్ స్తంభం పైకి ఎగిరిన రేకు



**అమరాపురం మార్చి 18 సీమవార్త :**మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో మడకశిర ప్రధాన రహదారి వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ముందు ఉన్న బాగులారు చిక్కన్న వారీ షాపుల ముందు భాగంలో ఏర్పాటుచేసిన భారీ రేకుల షెడ్డు గాలివానకు ఎగిసిపడి షాపుల ముందు భాగంలో ఉన్న విద్యుత్ స్తంభం పై పడినది. అయితే సకాలంలో విద్యుత్ అధికారులు ఏ ఈ సిద్దేశ్వర, పట్టణ లైన్మెన్ జయకుమార్ లు అప్రమత్తమై విద్యుత్తు సప్లైని నిలిపివేసి ఇనుపు రేకును తొలగించడానికి సహకరించారు. ఏలాంటి అపాయం జరగకుండా తక్షణం చొరవ చూపడం పట్ల ప్రజలు విద్యుత్ అధికారులకు అభినందనలు తెలిపారు. అనంతరం షాపుల యజమానులు భారీ రేకుల షెడ్డు ను తొలగించేశారు.

## హెచ్ పి గ్యాస్ సిలిండర్ గోడన్ పరిశీలించిన ఆర్డీవో



**అమరాపురం మార్చి 18 సీమవార్త :**మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామ సమీపంలో ఉన్న హెచ్ పీ గ్యాస్ గోడన్ ను మడకశిర ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోడన్ లో గ్యాస్ సిలిండర్లను స్థానిక తహసిల్దార్ లక్ష్మీ నరసింహం సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు జిబి శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్యాస్ సిలిండర్లు స్టాక్ లేదని ప్రస్తుతం లోడ్ వస్తున్నట్లు తెలియజేశారు.వచ్చిన తక్షణం ప్రతి ఒక్క వినియోగదారులకు సక్రమంగా అందించాలని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, గ్యాస్ ఆఫీస్ మేనేజర్ కరుణాకర్, స్థానిక విఆర్ఓ శివన్న, పాండురంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..


.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**గాండ్లపెంట, మార్చి 18 సీమవార్త...:** మండలంలోని కటారుపల్లి యోగివేమన జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ విద్యార్థుల కోసం అమలవుతున్న మధ్యాహ్నం భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి ఎమ్మెల్యే విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. ముఖ్యంగా ఇక్కడ బోధన ఎలా ఉంది, తదితర సమస్యల గురించి ఎమ్మెల్యే పాఠశాల హెచ్ఎం సరళ ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఇక్కడ జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం కాలికి ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన గ్రామానికి చెందిన ఏడిఏ శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, తెదేపా నాయకులు కేశవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దాసి రెడ్డి, కృష్ణమూర్తి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించండి

- పెనుకొండ ఆర్డిఓ

అమరాపురం మార్చి 18 సీమవార్త



మండల పరిధిలో బసవనపల్లి గ్రామ రెవిన్యూ పంచాయతీ పరిధిలోని ఆలదపల్లి గ్రామం వద్ద జరుగుతున్న భూముల రీ సర్వేను మడకశిర ఆర్డీవో ఆనంద్ కుమార్ బుధవారం పరిశీలించారు. స్థానిక తహసిల్దార్ లక్ష్మీనరసింహం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, తదితరుల సమక్షంలో ఆర్డిఓ భూముల రీ సర్వేను పరిశీలించి పగడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సక్రమంగా రీ సర్వే ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులను రీ సర్వే జరుగుతున్న తీరును ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివన్న, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ లు పాండురంగప్ప, చంద్రప్ప, టిడిపి పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పింఛ కుడి కాలువ పూడిక తొలగింపు



**టి సుండుపల్లి మార్చ్ 18 సీమ వార్త :**మండల పరిధిలోని మాచి రెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీ లో పించా కూడి కాలువలో పూడిక చేరడశీ వల్ల రైతులు తీవ్రంగా సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఎన్నారై సిద్దులయ్య, రెడ్డి, నాయక్, చంద్రమౌళి,లక్ష్మ నాయక్, రాంబాబు నాయక్ రైతులకు ఉపశమనం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నారై సిద్దులయ్య స్వంత నిధులతో పించ కుడి కాలువ పూడిక తీయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలువను శుభ్రం చేయడం ద్వారా సాగునీటి ప్రవాహం సక్రమంగా సాగేందుకు అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం, నాటు సారా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య.



**ధర్మవరం మార్చి 18, సీమ వార్త :** కర్ణాటక మద్యం, నాటు సారా అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఎక్సైజ్ కార్యాలయం తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం కానీ నాటు సారా కానీ విక్రయించరాదని తెలిపారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి మద్యం బాటిల్ ను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలి అని,అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాత నేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలి అన్నారు. అదేవిధంగా ప్రతి షాప్ లో ఎమ్మార్పీ రేట్లను అమలు చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ కార్యాలయాల్లో సీసీటీవీ టెండర్ అక్రమాలు

- అవినీతి ఆరోపణలలో పీడీ ప్రమీల -- చర్యలు ఎక్కడ ధర్మవరం బీఎస్పీ ప్రధాని కార్యదర్శి

ధర్మవరం రూరల్ మార్చి 18 (సీమవార్త):



ధర్మవరం పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచెర్ల నారాయణస్వామి మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న సీసీటీవీ టెండర్ వ్యవహారం తీవ్ర అనుమానాలకు తావిస్తోందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పేరుతో టెండర్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ సాయి వర్ణిక ట్రేడర్స్ అనే ఒకే ప్రైవేట్ సంస్థకు పనులు అప్పగించడం పారదర్శకతకు విరుద్ధమని ఆరోపించారు. జిల్లాలోని 12 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాలకు ఎటువంటి ఓపెన్ టెండర్ లేదా ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానం నిర్వహించకుండా ముందే నిర్ణయించిన సంస్థకు పనులు ఇవ్వడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా కొనుగోలు పారదర్శకత చట్టం, 1998ను ఉల్లంఘిస్తూ జిల్లా కొనుగోలు కమిటీ పేరుతో నిర్ణయాలు తీసుకోవడం అనుమానాస్పదమన్నారు. మహిళా అభివృద్ధి శాఖలో బేటీ బచావో బేటీ పఢావో, మిషన్ శక్తి, సక్షం అంగన్వాడి పథకాల నిధుల వినియోగంలో భారీ అక్రమాల ఆరోపణలు ఉన్నాయని, 2025--26 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన సుమారు ?29 లక్షల నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని తెలిపారు. కొనుగోలు చేసిన సామగ్రిలో నాణ్యత లోపాలు ఉండటం, 50 కిలోల డ్రమ్ముల బదులు 25 కిలోల డ్రమ్ములు ఇవ్వడం, అవసరమైన పరికరాలు లేకపోవడం గమనార్హమన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సామగ్రిని నేరుగా అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేయకుండా సీడీపీఓ కార్యాలయాలకు మాత్రమే తీసుకువచ్చి, అంగన్వాడి కార్యకర్తలే రూ.800 నుండి ?2000 వరకు ఖర్చు చేసి వాటిని తీసుకెళ్లాల్సిన పరిస్థితి కల్పించారని తెలిపారు. టెండర్ ప్రక్రియ పాటించకుండా సరఫరాదారులను ఎంపిక చేయడం, టెండర్ నోటిఫికేషన్ లేకపోవడం, ఏపీ ట్రాన్సపారెన్సీ పబ్లిక్ ప్రొకర్మెంట్ యాక్ట్ , ఏపీ ఫైనాన్సియల్ కోడ్ , జి యఫ్ ర్ లకు విరుద్ధంగా వ్యవహరించడం జరిగిందన్నారు. హిందూపురం చిల్డ్రన్స్ హోమ్‌లో విద్యుత్ సామగ్రి కొనుగోళ్లలో కూడా టెండర్ వివరాలు వెల్లడించకపోవడం, పారదర్శకత లోపించడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. అదేవిధంగా సీడీపీఓల పరిధిలో జరగాల్సిన టెండర్ ప్రక్రియలో జోక్యం చేసుకుని నిర్ణయాలను స్వయంగా తీసుకోవడం, సీడీపీఓలపై ఒత్తిడి తీసుకువచ్చి టెండర్లను బలవంతంగా ఆమోదింపజేయాలని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. హిందూపురం చిల్డ్రన్స్ హోమ్‌లో కూడా టెండర్‌ను కన్ఫర్మ్ చేయాలని ఇదే విధంగా ఒత్తిడి, బెదిరింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే సంబంధిత అధికారి పీడీ ప్రమీలపై జాయింట్ కలెక్టర్ గారికి పలుమార్లు ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అవినీతి మరింత ప్రోత్సహం పొందుతోందని, ఇది సంబంధిత అధికారులకు రక్షణ కల్పిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంలో ఇదే విషయమై బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ఆధారాలతో సహా ఫిర్యాదులు ఇస్తుండగా, వారిపైనే జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారికి మానసిక వేధింపులు చేస్తున్నారని ఫిర్యాదులు ఇవ్వడం వెనుక ఉద్దేశ్యం ఏమిటి అని ప్రశ్నించారు. యసి సామజిక వర్గం కి చెందిన జిల్లా కో ఆర్డినేటర్ సుదీష్ వర్మ ను అన్యాయం గ ఉద్యోగం నుంచి తొలగించడం, ముఖ్యంగ యసి ఎస్టీ బీసీ లను అనగా దొక్కె చర్యలు కి పాల్పడుతున్నారని,ప్రశ్నించే వారిని బెదిరించడం మీ ధోరణా అని పీడీ ప్రమీలను ప్రశ్నించారు. అలాగే ప్రజా పరిష్కార వేదిక ద్వారా పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత వారికి తెలియకుండా క్లోజ్ చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఈ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగే అవకాశముందని పేర్కొంటూ వెంటనే సీసీటీవీ పనులను నిలిపివేసి పారదర్శక టెండర్ విధానం ద్వారా తిరిగి నిర్వహించాలని, మొత్తం వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని, ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ గారిని కోరారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ, ఎస్సీ జన సంఘం, జై భీమ్‌రావు భారత్ పార్టీ నాయకులు పీడీ ప్రమీలపై అనేక ఫిర్యాదులు అందించినప్పటికి చర్యలు తీసుకోకపోవడం అవినీతిని ప్రోత్సహించడమేనని తీవ్రంగా విమర్శించారు. కాబట్టి ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని పీడీ ప్రమీలను సస్పెండ్ చేసి అవినీతికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ధర్మవరం లో నిర్వహించిన ప్రకటనలో వెల్లడించారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి మెట్టు -హరీష్ బాబు

- చెత్త నిర్వహణలో ప్రజలు ముందుకు రావాలి
- ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలి -- స్వచ్ఛ రథం ప్రారంభోత్సవంలో హరీష్ బాబు పిలుపు



**ధర్మవరం రూరల్ మార్చి 18 (సీమవార్త):--** ధర్మవరం నియోజకవర్గ ప్రజలు, గ్రామాలు మరియు పట్టణాలలో పరిశుభ్రతను కాపాడుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని బుధవారం తాడిమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం(ఎంపీడీఓ) వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలు మరియు పట్టణాలలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు పరిశుభ్రతే మొదటి అడుగు అని, మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం, ముఖ్యంగా డ్రై వేస్ట్‌ను వేరు చేసి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. చెత్తను సరైన విధంగా నిర్వహించడం ద్వారా గ్రామాలు మరింత అందంగా మారడమే కాకుండా, వ్యాధుల నివారణకు కూడా ఇది ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ప్రత్యేకతగా, చెత్తను అందజేసే ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ప్రోత్సాహకంగా అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. దీని ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెరగడంతో పాటు, వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మరియు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ స్వచ్ఛ రథం కార్యక్రమం గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా ఒక కీలక అడుగు అని హరీష్ బాబు అన్నారు. ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామం గా మారాలని, అందుకు ప్రజల సహకారం అత్యవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ఏ.వీ. రంగారావు, డిప్యూటీ ఎంపీడీఓ విరశేఖర్ నాయుడు, మండల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.ఝ

# కూటమి ప్రభుత్వం రాగానే రూ.3వేలు పింఛన్ పెంచాం..

- ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.

ధర్మవరం రూరల్ మార్చి 18 (సీమవార్త):





కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 3వేల రూపాయలు పింఛన్ పెంచిందని.. ఇప్పుడు అదే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ధర్మవరం ఆర్టీసీ డిపో ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ఆర్టీసీ అధికారులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఊపి దివ్యాంగులు ప్రయాణించే బస్సును ఎమ్మెల్యే సునీత ప్రారభించారు. అనంతరం వారితో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. జీరో ఫేర్ టికెట్ ను వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు.. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. దివ్యాంగులను మొదటి నుంచి ప్రోత్సహిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం రాక ముందు అందరికీ ఇస్తున్నట్టుగానే దివ్యాంగులకు కూడా 3వేల రూపాయలు మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు. కానీ ప్రభుత్వం రాగానే దివ్యాంగుల స్థితిగతుల్లో మార్పు తేవాలని.. వారికి ఆర్థిక చేయూతనందిచాలని పింఛన్ ను 6వేలు చేశారన్నారు. గతంలో 50శాతం మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఉండేదన్నారు. ఇప్పుడు దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. 100శాతం వికలత్వం ఉన్న వారికి సహాయంగా వచ్చే వారికి కూడా టికెట్ లో 50శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 11లక్షల మందికి దీని ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రధాన్యత వారిగా దీనిని అందిస్తారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు సీట్లు ఇచ్చి తోటి ప్రయాణీకులు కూడా సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ జాతీయ నాయకులు అంబటి సతీష్, టిడిపి నాయకులు సంధ రాఘవ, కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, పారిశే సుధాకర్, బేబీ, కిరోసిన్ పోతులయ్య, హరికుమార్, వికలాంగుల పట్టణ అధ్యక్షుడు స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ గోవింద్ నాయక్



**గుంతకల్ మర్చి 18 సీమా వార్త :** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం బుధవారం రోజున రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయం నందు ఈరోజు ఆయన్ను కలవడం జరిగింది గుంతకల్ నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకోవడమైనది పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది మీకు ఏ సమస్య వచ్చినా మీకు అందుబాటులో గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి గారు అందుబాటులో ఉంటారు అని తెలియజేస్తూ ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరడమైనది అలాగే ప్రభుత్వ చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాలు ప్రజల్లో తీసుకువెళ్లాలని తెలియజేయడమైనది ఆయనతోపాటు పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి గారిని మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డి గారిని తదితర నాయకులను జే సి ఎస్ మాజీ మండల కన్వీనర్ ఎన్ గోవింద నాయక్ నియోజకవర్గ ఐటీ వింగ్ విభాగం కన్వీనర్ ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి గారు కలవడం జరిగింది

# అత్యధిక కాలం మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన

# చైర్మన్ ను సన్మానించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి

**మడకశిర మార్చి 18 సీమ వార్త** :నగర పంచాయతీలో అత్యధిక కాలం మున్సిపల్ చైర్ పర్సన్ గా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన లక్ష్మీ నరసమ్మ తనయుడు జయరాజు 7 వార్డు లో కౌన్సిలర్ గా గెలుపొంది, 2021నుండి 2025 ఏప్రిల్ నెల ఆఖరి వరకు మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగరు, అంటే 4 సం"రాల 2 నెలలు పదవి చేపట్టి రికార్డుకు ఎక్కారు. గతంలో చైర్మన్ ఎవరు కూడా ఇంతకాలం పని చేయలేదు. బుధవారం మడకశిర నగర పంచాయతీ 2021సం" నుండి 2026 నాటి కౌన్సిల్ సభ్యులకు మంగళవారంతో పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తి



అయిన సందర్భంగా, మడకశిర నగర పంచాయతీ కమిషనర్ మున్సిపల్ ఆఫీస్ లో ఆత్మీయ పదవి విరమణ సభ ఏర్పాటు చేసి కౌన్సిల్ సభ్యులకు అందరికీ సన్మానం చేయడం జరిగింది. అలాగే వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ని కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ రావు ఏఈమురళీధర్ ,మున్సిపల్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి మాజీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి కో ఆప్షన్ మెంబర్లు ఎస్ ఎన్ కృష్ణమూర్తి సైఫుల్లఖాన్ , కౌన్సిలర్లు: అంజన్ కుమార్ యాదవ్, శ్రీనివాసులు (శీనా), సుధీర్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# మడకశిరలో ఘనంగా దివ్యాంగశక్తి పథకం ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు
- స్వయంగా బస్సును నడిపిన ప్రయాణీకులను ఉత్సాహపరచిన ఎం.ఎస్.రాజు
- ప్రయాణీకులకు టిక్కెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**మడకశిర మార్చి 18 సీమ వార్త:** నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే సర్కిల్ వద్ద బస్సుకు పూజ నిర్వహించి, రిబ్బన్ కత్తిరించి, పచ్చజెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. అంతేకాదు ఎమ్మెల్యే స్వయంగా డ్రైవర్ గా మారారు. పూలే సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఎం.ఎస్.రాజు బస్సును నడిపారు. అంతేకాదు ప్రయాణీకులకు కండక్టర్ మాదిరి టిక్కెట్లు ఇచ్చి పథకం గురించి వివరించారు. దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువమంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు అవసరమైన పథకాలను సరైన సమయంలో అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 500 మందికి ఇఫ్తార్ విందు ఇచ్చిన... టిడిపి నేత మహమ్మద్.

... విందుకు హాజరైన మంత్రి భర్త, రాష్ట్ర టిడిపి నేత వెంకటేశ్వరరావు.





**గోరంట్ల మార్చి 18 సీమ వార్త.:** మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు మల్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రంజాన్ పండుగను పురస్కరించుకొని దాదాపు 500 మందికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త టిడిపి నేత వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వెంకటేశ్వరరావు తో పాటు మహమ్మద్, ఫిరోజ్, అజంతుల్లా,బాబావాలి, హసేన్ లతోపాటు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, సింగిల్ విండో అధ్యక్షులు బిలాల చెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, మల్లాపల్లి వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, సుభహన్, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, షామీర్, హరీష్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో వెంకటేశ్వరరావును మహమ్మద్ పూలమాలలు సెలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పాల్గొన్నారు.

## వాక్సిన్ పై అపోహ వద్దు డాక్టర్ దిలీప్ గుప్తా



**టి సుండుపల్లె, మార్చి 18 సీమ వార్త :** ప్రభుత్వం మహిళలో వచ్చే గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ నివారణకై హెచ్. పి. వి ఉచితంగా వ్యాక్సిన్ ఇస్తున్నారు...చాలా మంది ప్రజలలో ఈ వాక్సిన్ గురించి తప్పుడు అపోహలు ఉన్నాయి, పిల్లలు పుట్టరని , రూతుశ్రావం రాదు అని, టీకాలు మా పిల్లలు పైనే మొదటి సారి వేసి ప్రయోగం చేస్తున్నారు అని అపోహ పడుతున్నారు, ఇది ముమ్మాటికీ అపద్ధం, ఇదే వాక్సిన్ ప్రైవేట్ లో గ్రాడసీల్ పేరుతో 4 వేల రూపాయలు తీసుకొని టీకాలు వేస్తున్నారు మరియు కొని లక్షల మంది వేసుకుని క్షేమంగా ఉన్నారు.ప్రభుత్వం అంత ఖరీదైన వాక్సిన్ మీకు ఉచితంగా పంపిణి చేస్తుంది, కావున ఎటువంటి అపోహ పడకొండా వాక్సిన్ వేసుకొని మీ పిల్లలో గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ రాకుండా నివారించు కోవాలి అని డాక్టర్. దిలీప్ గుప్తా పిలుపునిచ్చారు.

## వడదెబ్బపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**టి. సుండుపల్లి, మార్చి 18సీమ వార్త** :మండల పరిధిలోని రాయవరం అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వడదెబ్బ మరియు హెచ్‌పీవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయటకు వెళ్లేటప్పుడు గొడుగు ఉపయోగించడం, తెల్లని దుస్తులు ధరించడం, చెప్పులు వేసుకోవడం, తాగునీరు వెంట తీసుకెళ్లడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని తెలిపారు. అలాగే హెచ్‌పీవీ టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ సమస్య: ధరల పెంపుపై కాంగ్రెస్ ప్రతిఘటన





**బళ్లారి, మార్చి 18 సీమ వార్త:** గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో, దేశంలో గ్యాస్ సిలిండర్లు లభించకపోవడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, సిలిండర్ ధరల పెంపు అనేది గాయంపై కారం చల్లినట్లుగా ఉంది. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఈ రోజు నగరంలో నిరసన తెలిపింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నగరంలోని గడగి చెన్నప్ప సర్కిల్ వద్ద సమావేశమై, సిలిండర్ ధరలను పెంచినందుకు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కట్టెల పొయ్యిపై తయారు చేసిన టీని ప్రజలకు పంపిణీ చేయడం ద్వారా వారు తమ నిరసనను వ్యక్తం చేశారు.

సర్కిల్ వద్ద కట్టెల పొయ్యిపై టీ తయారు చేయడం ద్వారా వారు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ల కొరతను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మేయర్ గాదెప్ప, లిడ్కర్ అధ్యక్షుడు ముండ్రిగి నాగరాజు, హెచ్. సిద్ధేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఉండి ఆదాయం 6,79600



**ఆమడగూరు మార్చి 18 ఆమడగూరు :** శ్రీ సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలం శ్రీ చౌడేశ్వరి దేవి తేరు జ్యోతి ఉత్సవాల సందర్భంగా బుధవారం నాడు అమ్మవారు ఉండి గ్రామస్తుల సమక్షంలో లెక్కింపు చేయగా ఒక సంవత్సరానికి 6,79,600 ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి తెలిపారు.ఈ మొత్తాన్ని అమ్మవారి ఆధ్వర్యంలో అమ్మవారి ఖాతాలో బ్యాంకులో జమ చేస్తున్నామని,జరగబోయే అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు ఖర్చుల నిమిత్తం నిర్వహిస్తామని రాబోవు రోజుల్లో అమ్మవారి ఆదాయం మరింతగా పెరుగుదల కావాలని ఆలయ అభివృద్ధి చెందాలని ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు జడ్పీటిసి కవిత శంకర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి,రాజు,భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, లచ్చి,దొడ్డశీమూర్తి, ఆదినారాయణ, రమణ, శ్రీనివాసులు,మధుసూదన్ రెడ్డి ,పేరవాండ్లపల్లి ఎస్ పాలు, కిష్టప్ప,కాసుల వెంకటరమణ, అమడగూరు,, గుండువారిపల్లి, చీకిరేవులపల్లి గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## నారా వారి పల్లెలో సినీ హీరో నారా రోహిత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు



**మడకశిర మార్చి 18 సీమ వార్త:** తిరుపతి జిల్లా చంద్రగిరి యోజకవర్గం నారా వారి పల్లె గ్రామం లో సీఎం నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మోహన్ నాయుడు జయంతి సందర్భంగా సినీ హీరో నారా రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి జయంతి సందర్భంగ వారి కుటుంబ సభ్యులు నారా వారి పల్లె గ్రామం లోని వారి తండ్రి సమాధి ని దర్శించుకుని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో చందగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, ఏపీ శాప్ చైర్మన్ రవినాయుడు, టీటీడీ బోర్డు మెంబర్ డాలర్ దివాకర్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా మడకశిర మండలం క్లస్టర్ ఇంచార్జ్ మురళి బాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి - జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కమ్మన



**ధర్మవరం రూరల్ మార్చి 18 (సీమవార్త):** గ్రంథాలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, అప్పుడే మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని జిల్లా గ్రంథాలయ



కార్యదర్శి కమ్మన తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల గ్రంథాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. తదుపరి తీరుబజారులో ఉన్న రీడింగ్ రూములు కూడా వారు పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠకులతో సమావేశాన్ని నిర్వహించి, గ్రంథాలయం యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. గ్రంథాలయంలో పాఠకుల ద్వారా ఎటువంటి ఫిర్యాదులు అందకుండా పాఠకులకు కావలసిన అన్ని పుస్తకాలను దాతల ద్వారా గాని, కార్యాలయం ద్వారా గాని తెప్పించుకోవాలని తెలిపారు. సమన్వయంతో అందరూ పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, రాము, శివమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి



**మడకశిర మార్చి 18 సీమ వార్త:** తెలుగు ప్రజల కు నూతన పండుగ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ అదేవిధంగా ముస్లింల పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఉగాది పండుగను, ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగులకు ఉపయోగపడే దివ్యాంగ శక్తి పథకం నూ ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్ మర్చి 18 సీమా వార్త

గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పథకం ద్వారా 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత కలిగిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇప్పటికే మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ఇప్పుడు దివ్యాంగులకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించడం ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంగా నిలిచింది.ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమానంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ప్రయాణ సౌలభ్యం కలిగి వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి , మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్.కృష్ణారెడ్డి,ఎంపీడీవో దేవదాస్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఖాజావలి మరియు కుటమి, నాయకులు కార్యకర్తలు,ప్రభుత్వం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ద్వారా సాగునీరు..!!



గాండ్లపెంట, మార్చి 18 సీమవార్త

వ్యవసాయాన్ని లాభసాడిగా మార్చేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మద్ది వారి గొంది గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా యేడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసి గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో 5 పంచ సూత్రాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతులకు చెప్పిన ప్రకారం మూడు విడతల్లోరూ. 20 వేలు నగదును అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు జమ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 90% సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా తుంపర్ పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే రైతులకు యాంత్రికరణ పనిముట్లను సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. కదిరి నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్యను అధికమించడానికి ప్రతి మండలంలోని త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక విద్యుత్ లైన్లు లాగుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా గాండ్లపెంట మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా జలాలను తీసుకొస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకానికి టెండర్లు కూడా పూర్తయినట్లు తెలిపారు. ఐదారు నెలల్లో పనులు పూర్తిచేసి వచ్చే ఏడాదికి జలాలను తీసుకొచ్చి చెరువులకు నీటిని నింపుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అంతేకాకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా అధికారులు, నాయకులకు అక్కడి సమాచారాన్ని తెలుసుకొనేందుకు వాట్సప్ ద్వారా తెలియజేస్తామన్నారు . అదేవిధంగా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా, డిఏపి, జిప్సం తదితర ఎరువులను అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గురించి అధికారులు, నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు పార్థసారథి మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిశలు ఆలోచించే ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వమేనని తెలియజేశారు. అనంతరం అన్నదాత సుఖీభవ కరపత్రాలను ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి రైతులకు అందజేశారు. మూడు విడతల్లో ఎవరెవరికి ఎంత నగదు జమైందో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ రాష్ట్ర మహిళా డైరెక్టర్ పర్వీన్ భాను, ఏ డి ఏ సనావుల్లా, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో షాదాబ్, సింగల్ విండో అధ్యక్షుడు రామాంజుల రెడ్డి, సర్పంచులు సుధాకర్, శివప్ప నాయుడు, సిద్దారెడ్డి, కూటమి నాయకులు, కొండయ్య, వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేష్, నాగరాజు,,తెదేపా నాయకులు,కార్యకర్తలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్యాంకుబండ్ ను తలపించే విధంగా...

## చెరువు కట్ట సుందరకరణ.

-మొదటిపేజీ తరువాయి

క్రేన్ సహాయంతో భారీ గజమాలతో మంత్రిని సన్మానిస్తూ ఆహ్వానించారు. అనంతరం చెరువు కట్టపై ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం 50 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధుల తో చెరువు కట్ట సుందరకరణ కార్యక్రమాలకు నాంది పలుకుతూ భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, సింగిల్ బిండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, నాగే నాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, నారా లోకేష్ యువగళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, సర్పంచ్ నరసింహమూర్తి, సుబ్బారెడ్డి, బాలు, నిదిమామిడప్ప,గిరిధర్ గౌడ్, అజంతుల్లా, ఆగిసం నాగరాజు, చింతా రామచంద్ర రెడ్డి, మేకల జయరాం, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, చింతా భాస్కర్ రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, బిజెపి హరినాథ్ రెడ్డి, మనోహర్, మూర్తి, కట్టుబడి అంజి, మల్లాపల్లి మహమ్మద్, వెంకటరెడ్డి,కావేరి, పవిత్ర లతో పాటు ఎంపీడీవో కమల భాయ్, ఇరిగేషన్ డిఇ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానం పెనుభూతం

## అక్కను కడతేర్చిన తమ్ముడు

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో దారుణం జరిగింది. అక్క చెడు తిరుగుళు తిరుగుతుందనే అనుమానంతో తమ్ముడు అక్కని చంపి ముక్కలు చేసి చెరువులో పడవేసిన ఘటన బయటపడింది. కొన్నాళ్ల క్రితం బావ చనిపోయిన తర్వాత అక్క ప్రవర్తన సరిగా లేదనే కోపంతో తమ్ముడు ప్పు రామ్ ఆమెను రెండు భాగాలుగా చేసి మజీత్ పూర్ చెరువులో పడేసాడు. గత నెల 28 నాడు బాటసింగారం కిరణం షాపు నుండి తప్పిపోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో హత్య వ్యవహారం బయటపడింది.

## రహదారిని కబ్జా చేసారు

## రోడ్డెక్కిన శంషీగూడ స్థానికులు

**కూకట్ పల్లి :** ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శాంషీ గూడ చెందిన ప్రజలు ఆందోళన చేపట్టారు. ప్రగతి నగర్ లోని ప్రణీత్ ఆంటీలియా తరహాలో శంషీగూడలో శిల్పా బృందావనం, సాయి హిల్స్ వాసులు కూడా రహదారిని కబ్జా చేసి గేట్లను ఏర్పాటు చేసి ఎవరిని రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం ప్రజలు రోడ్డెక్కారు. శనివారం,ఆదివారాలు వస్తే శాంషీ గూడ నుండి ఎల్లమ్మబండ కు వెళ్లడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని ఆరోపించారు. శిల్ప బృందావన్ నివాసాలు అన్ని హెచ్ఎండిఏ లేఔట్ తో ఏర్పాటుచేసి గేటెడ్ కమ్యూనిటీ అంటూ రహదారిని మూసివేసారని అన్నారు. అదేవిధంగా సాయి హిల్స్ వాసులు కూడా రోడ్డు పై గోడ నిర్మాణం చేపట్టడం పైన ఇప్పటికే డిప్యూటీ కమిషనర్లకు ఉన్న అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. తమకు స్పీకింగ్ ఆర్డర్లలో తోపాటు వీటిని తొలగించాలని ఆదేశాలు ఉన్న ఎవరూ పట్టించుకోకపోవడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను సైతం ఆశ్రయించి ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటి పైన విచారణ జరిపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఈ రోడ్డును ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దీని ద్వారా మియాపూర్ నుండి వచ్చేవారు నేరుగా గాజులరామారం వెళ్లేందుకు వీలు ఉంటుంది అని తెలిపారు.

# కౌన్సిలర్లకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఘనంగా సన్మానం

- కాలపరిమితి ముగియడంతో కౌన్సిలర్ల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే
- భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సూచన





**మడకశిర మార్చి 18 సీమ వార్త** :మున్సిపాలిటీ పాలకవర్గం కాలపరిమితి ముగిసిన సందర్భంగా మడకశిర అభివృద్ధి కోసం పనిచేసిన మున్సిపల్ కౌన్సిలర్లను స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుల, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పూలదండ వేసి, జ్ఞాపికలు బహుకరించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.... .మడకశిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మడకశిర పట్టణాభివృద్ధికి పాలకవర్గం చేసిన సేవ కొనియాడదగినది. మారుమూల ప్రాంతంలో ఉన్న మడకశిరను అంచెలంచెలుగా అభివృద్ధిలోకి తీసుకొస్తున్నాం. కేవలం 20నెలల కూటమి పాలనలోనే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాం. భవిష్యత్తులోనూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు మడకశిర పట్టణాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతాం. ఈ కార్యక్రమాలన్నింటిలో పార్టీలకు అతీతంగా

ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యం కావాలి. మడకశిర భావిపౌరులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు సహాయసహకారాలు అందించాలని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వైస్ చైర్మన్ ప్రభావతి, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్లు, వారి కుటుంబ సభ్యులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం నింపే దిశగా ప్రభుత్వ చర్యలు







....దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

**పెనుకొండ :మార్చి 18 సీమ వార్త :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి సవితమ్మ తెలిపారు.. పెనుకొండ లోని బస్టాండ్ లో పథకాన్ని మంత్రి సవిత ప్రారంభించారు అనంతరం పెనుకొండబస్టాండ్ నుంచి క్యాంపు కార్యాలయం వరకు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు

తదనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి సవిత గారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ...అభివృద్ధితో పాటు సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు .దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాల ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా దివ్యాంగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సౌకర్యంతో విద్య, ఉపాధి, వైద్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతోందన్నారు.దివ్యాంగులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడం కోసం నెలవారీ పెన్షన్‌ను రూ.4 వేల నుండి రూ.6 వేల వరకు పెంచినట్లు చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులకు ఈ పెన్షన్ అందుతుండగా, దీనిపై ప్రభుత్వం ఏడాదికి రూ.207 కోట్లకు పైగా వ్యయం చేస్తున్నట్లు వెల్లడించారు.అంతేకాకుండా, దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు విస్తరించాయని తెలిపారు. ఇప్పటికే 21 వేల మందికి పైగా దివ్యాంగులు ఈ అవకాశాలను వినియోగించుకున్నట్లు చెప్పారు.దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కూడా విస్తృతంగా జరుగుతోంది. వీల్ చెయర్లు, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు వంటి పరికరాలను అందజేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు.స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తూ దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. నాన్-స్టాప్, ఇంటర్-స్టేట్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ



ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ప్రయాణ సౌకర్యాలను మరింత విస్తరించినట్లు పేర్కొన్నారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో దివ్యాంగులకు గౌరవప్రదమైన స్థానం కల్పించడమే లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనందరావు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య విశ్వవిద్యాలయం ఈ ఏడాదే

# రామనగరకు తరలింపు: ఛాన్స్ లర్ డాక్టర్ భగవాన్

**బళ్లారి, మార్చి 18 సీమ వార్త:** ప్రస్తుతం బెంగళూరులో ఉన్న రాజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయం, ఈ ఏడాదే రామనగరలోని 216 ఎకరాల ప్రాంగణానికి తరలించబడుతుందని రాజీవ్ గాంధీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ భగవాన్ బి.సి. తెలిపారు. ఈ నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న మాదకద్రవ్యాల ముప్పును దృష్టిలో ఉంచుకుని, 'మాదకద్రవ్య రహిత భారతదేశం' ప్రచారాన్ని ప్రారంభించామని, ఇప్పటికే 16 జిల్లాల్లో దీనిని అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. బళ్లారిలో కూడా ఈ ప్రచారం విజయవంతంగా అమలు చేయబడిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కళాశాలలోనూ ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశామని, మాదకద్రవ్యాల ముప్పును నివారించేందుకు ఒక ప్రత్యేక



కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు. అవయవ దానంపై కూడా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 58 వేల మంది అవయవ దానం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. అవయవ దానం కోసం నమోదు చేసుకున్న వెంటనే వాటిని దానం చేయాల్సిన అవసరం లేదని, దాత శరీరం పనిచేయడం ఆగిపోయిన (మరణించిన) తర్వాతే అవయవాలను స్వీకరిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 85,000 మంది 'వాకథాన్' (నడక ప్రదర్శన)లో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని 25 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బోధనా సిబ్బంది కొరత ఉందని, ఈ ఖాళీలను భర్తీ చేసేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరామని ఆయన తెలిపారు. బళ్లారిలోని ఎ×మీా సంస్థ మంచి విద్యాబోధనను అందిస్తోందని ఆయన సమర్థించారు.

ఈ విలేకరుల సమావేశంలో నగరంలోని తారానాథ్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ గనిగేర, దాదిశభోద్ ఫౌండేషన్‌కు చెందిన శివనాగి రెడ్డి, అలాగే ఆరోగ్య విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యులు మధుసూదన్, ఓబల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ పంజా

**లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఆర్ఐ రిచర్డ్ సైమన్**

**కార్యాలయంలో రికార్డుల క్షుణ్ణంగా పరిశీలన.**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ంఅః) అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు రెవెన్యూ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. ఒక వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన ఘటనలో పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రిచర్డ్ సైమన్ అధికారులకు చిక్కారు.గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తన మోటేషన్ ఫైల్ (ఓబీబిజీబితినీని ఈతిశ్రీవ) ప్రక్రియ పూర్తి చేయించుకోవడానికి ఆర్ఐ రిచర్డ్ సైమన్‌ను సంప్రదించారు. ఇందుకు గాను ఆర్ఐ రూ. 15,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడి నుంచి ఫిర్యాదు అందుకున్న ఏసీబీ రంగారెడ్డి రేంజ్ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా రిచర్డ్ సైమన్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటన నేపథ్యంలో పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. కార్యాలయంలోని పలు కీలక రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత కొంతకాలంగా పెండిం గ్‌లో ఉన్న ఫైళ్లు, ధరణికి సంబంధించిన వ్యవహారాలు, ఇతర అవకతవకలపై ఆరా తీస్తున్నారు.

## నడి రోడ్డుపై పసికందు మృతదేహం కలకలం

**ఆదిలాబాద్ :** గుడిహత్నూర్ మండల సమీపంలో జాతీయ రహదారి పక్కన మగ పసికందు మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పసికందును ఎవరైనా కావాలనే వదిలేశారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## తమిళనాడు ఎన్నికల బిజెపి ఎస్సీ మోర్చా కో-ఇంచార్జ్ గా

## 'ఎస్. కుమార్' నియామకం

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న 'శ్రీ ఎస్. కుమార్' గారికి పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని, ఆ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎన్నికల సహ-ప్రభారీ (కో-ఇంచార్జ్) గా ఆయనను నియమిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, కేరళం రాష్ట్రాలకు కూడా ఎస్సీ మోర్చా తరపున ప్రభారీలను, సహ-ప్రభారీలను నియమించారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి ప్రభారీగా శ్రీ శంభునాథ్ తుండియా గారిని, సహ-ప్రభారీలుగా ఎస్. కుమార్ ని మరియు ఎస్. మునిస్వామి (మాజీ ఎంపీ) గారిని నియమించారు.ఎస్. కుమార్ గత కొంతకాలంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన పార్టీ నాయకత్వం, తమిళనాడు ఎన్నికల్లో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ, పార్టీ విజయానికి వ్యూహరచన చేసేందుకు ఈ కీలక బాధ్యతను కట్టబెట్టింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి ఎస్. కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ముంబై నుంచి థాయ్‌లాండ్ వరకు డ్రగ్స్ కనెక్షన్

**హైదరాబాద్, :** మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో భారీగా డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ (ఆఈ) బృందం మెరుపు దాడులు నిర్వహించి నిషేధిత మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది.